# నారీ శక్తి. ప్రయాణ భద్రత




కెరీర్ గైడెన్స్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్..

ముఖ్య అతిథులు

నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్. పి సంజీవరెడ్డి.

సబ్ కలెక్టర్ ఉమా హారతి..



# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

ఆదివారం 24 ఆగస్టు 2025 పేజీలు : 12

## వృద్ధుల పట్ల వారి కన్న పిల్లలు అలసత్వం వహిస్తే చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారు

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, మెదక్ జిల్లా నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీఆధ్వర్యంలోప్రపంచ వృద్ధ దినోత్సవం పురస్కరించుకొని కౌడిపల్లి మండల్ తునికి డి రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఓల్డ్ ఏజ్ హెూం లో ప్రపంచ వృద్ధ దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది,






ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన నిర్మించుకోవాలి

సీజనల్ వ్యాధులపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

నార్సింగి మండల కేంద్రంలో సుడిగాలి పర్యటనల్లో కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మండ్ల పురోగతి, పల్లె దావకాన విస్తృత తనిఖీలు.

## ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తే వ్యాధులు దరి చేరవు

ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి సాధించాలని, ప్రజారోగ్య పరిరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. నార్సింగి మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిఆస్పత్రి లో ఉన్న మందుల గదికి వెల్లి నిల్వ ఉన్న వివిధ రకాల మందులను ఆయన పరిశీలించారు. మందుల నిల్వల రిజిస్టర్, సిబ్బంది హాజరు పట్టిక, ఓపి రిజిస్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# వృద్ధుల పట్ల వారి కన్న పిల్లలు అలసత్వం వహిస్తే చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారు






న్యాయమూర్తి ఎం. హేమలత

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు23** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, మెదక్ జిల్లా నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీఆధ్వర్యంలోప్రపంచ వృద్ధ దినోత్సవం పురస్కరించుకొని కౌడిపల్లి మండల్ తునికి డి రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఓల్డ్ ఏజ్ హెూం లో ప్రపంచ వృద్ధ దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ విచ్చేసి ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులకు శుభాకాంక్షలు అనంతరం సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం కన్న తల్లిదండ్రుల వృద్ధుల బాగోగులను, వారి ఆలనా పాలన పూర్తి బాధ్యత కన్న పిల్లలపైనే ఉంది అన్నారు, చిన్నతనం నుండి పిల్లలని కన్న తల్లిదండ్రులు అల్లరి ముద్దుగా ఎటువంటి కష్టాలు లేకుండా పెంచి పెద్ద చేయడం జరుగుతుందని, నేటి సమాజంలో తల్లిదండ్రులను పట్టించుకోకుండా ఇబ్బందుల గురి చేస్తున్నారు, తరచూ పత్రికలలో సామాజిక మాధ్యమాలలో కోర్టుల దృష్టికి వస్తున్నటువంటి ఉదాంతాలు నిర్మూలించి చట్టాలను ప్రతి పౌరుడికి తెలియజేసి వారికి ఉన్న హక్కును చట్టబద్ధంగా సద్వినియోగం చేసుకోవడం కోసం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి తగు చట్టాలను పరిచయం చేస్తూ సీనియర్ సిటిజల్లును నిర్లక్ష్యం చేసే వ్యక్తులకు చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారని, వారు సంపాదించినటువంటి స్థిర చరస్తులను తిరిగి వారి కన్న తల్లిదండ్రుల పేరుపై బదిలైహించబడుతుందని తెలియజేయడం జరిగింది, అనంతరం ట్రస్టులో ఉన్నటువంటి వృద్ధుల బాగోగులు చూసుకోవడానికి చెల్లించే డబ్బుల వివరాలు, భోజన వివరాలు అడిగి తెలుసుకుని, వారు నివసించే గదులను పరిసరాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వృద్ధులు మాట్లాడుతూ రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ లో మా బాగోగులు మంచిగా చూసుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల తహశీల్దార్ జి.కృష్ణ, కౌడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రంజిత్ రెడ్డి, రామనాయుడు చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ డా.ఎం.దేవేందర్ రెడ్డి,ఓల్డ్ ఏజ్ హెూమ్ వాలంటర్ కే.జగదీష్, లీగల్ సర్వీస్ సిబ్బంది, వృద్ధులు, పాల్గొనడం జరిగింది.

# డీజే లకు అనుమతి లేదు

భక్తి శ్రద్దలతో వినాయక చవితి పండగ జరుపుకోవాలి
నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి
మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి

**కొల్చారం,ఆగస్టు 23, ప్రజాజ్యోతి** : వినాయక చవితి పండగను శాంతి భద్రతల నడుమ, భక్తి శ్రద్దలతో జరుపుకునేలా కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి సూచించారు. జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు శనివారం కొల్చారం పోలీస్ స్టేషన్ ఎస్సై మోహినోద్దీన్ ఆధ్వర్యంలో మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. మండపాలు రోడ్లను ఆక్రమించకుండా ఏర్పాటు చేయాలని, పూజా కార్యక్రమాల సమయంలో మాత్రమే సౌండ్ సిస్టమ్ వినియోగించాలని, డీజే సౌండ్, మద్యం సేవించడం, అల్లర్లు జరగడం వంటి ఘటనలు చోటు చేసుకుంటే నిర్వాహకులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా వినాయకుడి ఊరేగింపుల్లో ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. మండపాల వద్ద ఎప్పుడూ బాధ్య తగల వ్యక్తి ఉండాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నవరాత్రులను భక్తి శ్రద్దలతో నిర్వహించాలని పిలుపుని చ్చారు. నిమజ్జనం తేదీని ముందుగానే పోలీసులకు తెలియజేయాలని, దానికి అనుగుణంగా బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. నిమజ్జనం రోజున పటాకులు వాడకూడదని, వాటి వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశముందని హెచ్చరించారు. ఏవైనా గొడవలు జరిగే అవకాశముంటే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారమివ్వాలని, నిర్వాహకులే వివాదాలు తలెత్తకుండా కృషి చేయాలని సీఐ స్పష్టం చేశారు.గణేష్ నవరాత్రులు జరుపుకునే మండపాల ఏర్పాటు చేసుకునేటువంటి భక్తులు పోలీస్ వారికీ దరఖాస్తు చేసుకోవాలన్నారు, మండపాల ఏర్పాటు చేసుకునేవారు పోలీస్ అనుమతి తీసుకోవాలని,పెద్ద పెద్ద శబ్దాలకు ఆర్గాన్స్ దెబ్బతింటాయి కనుక డీజే లకు అనుమతి లేదని, కావున గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ వారికీ సహకరించి, భక్తి శ్రద్దలతో, గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశం లో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, గుండు నాని, నరేష్ గౌడ్, క్రాంతి గౌడ్, సజయ్ గౌడ్,పవన్, మల్లేశం,షాబోద్దీన్, మున్ను,ఖదిర్, లద్దు, వివిధ మండప నిర్వాహకులు పాల్గొన్నారు. ఎఎస్సై సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్,లక్ష్మన్, పీసీలు మహేష్,అశోక్,ఆంజనేయులు,తదితరులు ఉన్నారు.



## మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన


నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ




**సంగారెడ్డి , ఆగస్టు 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా శనివారం సంగారెడ్డిలోని తార డిగ్రీ కాలేజీలో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి మాట్లాడుతూ "యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి. అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వ మిషన్ పరివర్తన' కార్యక్రమం జరుగుతోంది. ఎవరైనా మత్తు పదార్థాలను సేవిస్తుంటే లేదా విక్రయిస్తుంటే 14446 లేదా 1098 హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం అందించవచ్చు అని తెలిపారు. అలాగే బేటీ బచావో బేటీ పఢావో వంటి కార్యక్రమాలు, యువతకు కౌన్సిలింగ్ కూడా జరుగుతోందని వివరించారు. పట్టణ సీఐ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి. మత్తు పదార్థాలు వినియోగించడం, విక్రయించడం చట్టపరమైన నేరం. కఠిన కారాగార శిక్షలు తప్పవు అని హెచ్చరించారు. తదనంతరం అధికారులు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై పోస్టర్లు ఆవిష్కరించారు. విద్యార్థులతో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, క్రైమ్ బ్రాంచ్ అధికారి రమేష్, తార డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్, జిల్లా ఆరోగ్య, విద్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద శంకరం పేట సంస్కార్ విద్యాలయ కరెస్పాండెంట్ కు ట్రెస్మా ఎడ్యుటెక్ ఎక్స్ పో ఉత్తమ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ అవార్డు ...

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిః




తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్య సంఘం ట్రెస్మా ఆధ్వర్యంలో శనివారం నాడు నియో కన్వెన్షన్ హాల్ జన్వాడా హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన ఉత్తమ కరస్పాండెంట్ మరియు ఉత్తమ ఉపాధ్యాయు సేవలకు ఏటా అందించే సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ అవార్డులను ప్రదానోత్సవం లో పెద్ద శంకరం పేట సంస్కార్ విద్యాలయ కరెస్పాండెంట్ సీతారామ రావు దేశ్పాండే కు అవార్డును ప్రధానం చేశారు. అవార్డు పొందినందుకు ట్రెస్మా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చౌదరి మరియు కార్యదర్శి జితేందర్ రెడ్డి, రవీందర్లకు సీతారామ రావు ధన్యవాదాలు తెలిపారు.....

# సెప్టెంబర్ 26, 27, 28 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే

యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి

ఈరోజు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించిన

(యు, ఎస్, ఎఫ్, ఐ) రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి



**సంగారెడ్డి , ఆగస్టు 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి శనివారం మాట్లాడుతూ, ఈ మహాసభల్లో విద్యారంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను చర్చించి, భవిష్యత్ కార్యచరణ రూపకల్పన చేయబోతున్నాము. ఈ మహాసభలకు జిల్లాలోని విద్యార్థినీ, విద్యార్థులు మరియు మేధావులు హాజరవుతారు. మనసంఘం 1984లో ఉస్మానియా యూనివర్సిటీ పోరాటాల గడ్డమీద అధ్యయనం, ఐక్యత, పోరాటం అనే నినాదాలతో ఉద్భవిస్తుంది. దేశంలో అందరికీ సమానమైన విద్యావకాశాలు కల్పించాలని, విద్యారంగా భివృద్ధికై నాటి నుండి నేటి వరకు కృషి చేస్తూవస్తుంది. దేశంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చినతర్వాత విద్యారంగంలో సమూలమైన మార్పులు తీసుకురావడానికి అనేక ప్రయత్నాలు చేస్తూ వస్తుంది. అందులో భాగంగానే ఇప్పుడున్న విద్యావిధానాన్ని పక్కనపెట్టి నూతన విద్యావిధానాన్ని తీసుకువస్తూ విద్యార్థులలో మేధావులలో గందరగోళాన్ని సృష్టిస్తూ వస్తుంది. విద్యారంగం పై కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నాయి. చట్టం ప్రకారం విద్యకు కేటాయించాల్సిన బడ్జెట్ను కేటాయించకుండా నీరు కారుస్తున్నారు. కొఠారి కమీషన్ ప్రకార కేంద్ర బడ్జెట్లో 20శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30, స్థూలజాతి ఉత్పత్తిలో 6శాతం నిధులు కేటాయించాలని ఉన్నప్పటికీ దీన్ని అమం చేయడంలో పూర్తిగా విరుద్ధంగా పరిపాలన కొనసాగుతూ వస్తున్నాయి. మరోవైపు విద్య కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణవైపు వేగవంతం. మార్పులు వస్తున్న పాలకులువాటిని ప్రోత్సహిస్తున్నారు. తప్పు ప్రభుత్వ విద్యావ్యవస్థను ప్రోత్సహించే పరిస్థితి లేదు. కార్పొరేట్ విద్యా వ్యవస్థలో కోట్ల రూపాయలు విద్యార్థులతో వ్యాపారాలు చేస్తున్న చూస్తూ ఊరుకుంటున్నారు. తప్పు పట్టించుకునే పరిస్థితి లేదు. ఇలా అనేక సమస్యలపై సమరశీల ఉద్యమాలను నిర్వహిస్తూ విద్యార్థుల గొంతుకగా యూఎస్ఎఫ్ విద్యార్థి సంఘం పోరాడుతూ వస్తుంది. మరిన్ని పోరాటాలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు ఈ మహాసభలు నిజామాబాద్ జిల్లా కేంద్రంగా నిర్వహించ బోతున్నాము. విద్యారంగాభివృద్ధికై జరిగే యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను నిజామాబాద్ నగరంలో సెప్టెంబర్ 26 27 28 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ మహా సభల జయప్రదానికి విద్యావంతులు మేధావులు, విద్యావేత్తలు, విద్యాసంస్థల యాజమానా మహా సభల జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, రవి తేజ, శేఖర్, సాత్విక్ రెడ్డి, మహేష్, ప్రశాంత్ , రాజు, బాబు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అమీన్ పూర్ రహదారుల సమస్యపై బీజేపీ నేతల వినతి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి ఆగస్టు 23 :**అమీన్ పూర్ మున్సిపాలిటీ లో రహదారులు, డ్రైనేజీ సమస్యలపై మండల బీజేపీ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం కమిషనర్ జ్యోతిరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటేల్ గూడా పరిధిలోని పలు కాలనీల్లో రహదారులు అధ్వాన స్థితిలో ఉన్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఇటీవల సిద్ధార్థ కాలనీ రోడ్డుపై స్థానికులు ఎమ్మెల్సీ అంజిరెడ్డిని కలిసి సమస్యను తెలిపిన విషయాన్ని గుర్తుచేశారు. ఇదే తరహాలో గతంలో భెహెచ్ఎల్ మెట్రో, హరివిల్లు టౌన్ షిప్, సృజనలక్ష్మీ, సూర్యోదయ కాలనీల్లో సీసీ రోడ్ల అధ్వాన స్థితికి చేరుకున్నాయని తెలిపారు. అప్పట్లో డిప్యూటీ సర్వే నిర్వహించినా పనులు పూర్తి కాలేదని పేర్కొన్నారు, మూడు ముఖ్యమైన లింక్ రోడ్లను తక్షణమే మరమ్మతువులు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీధర్ రెడ్డి, కోశాధికారి రామకృష్ణ రెడ్డి, సిద్ధార్థ కాలనీ సభ్యులు షణ్ముఖ, చంద్రశేఖర్తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

5గురు అరెస్ట్, రూ. 78,927/- నగదు, 05 సెల్ ఫోన్లు స్వాధీనం



**కొల్చారం,ఆగస్టు23, ప్రజా జ్యోతి** జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు కొల్చారం మండలంలోని ఏనగండ్ల గ్రామ పరిధిలోని కమ్మరి దాత్రి పొలంలో కొందరు పేకాట ఆడుతునరానే సమాచారంతో శనివారం మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న షేరి సంగమేశ్ , ఆకుల నరేష్, అర్జీ గాల గోపాల్, కాటికే మహేందర్, అల్లే అల్లే రమేష్ లను అదుపులోకి తీసుకోవ డం జరిగింది. మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు.వారిని కొల్చారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి వారి వద్ద నుండి రూ. 78,927/- నగదు, 05 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు హెచ్చరించారు.

## దేశంలోని పౌరులందరిలో ఒకే దేశ భావన పెంపొందించాలి




**చిన్నశంకరంపేట (ప్రజాజ్యోతి)** ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ పథకం లక్ష్యంలో భాగంగా దేశంలోని ప్రజలలో ఉమ్మడి గుర్తింపు పెంపొందించడానికి సుసంపన్నమైన వారసత్వం సంస్కృతి రాష్ట్రాల ఆచారాలు సాంప్రదాయాలను ప్రోత్సహించాలని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వాణికుమారి అన్నారు. శనివారం హెడ్ బాయ్స్ హెడ్ గర్ల్ ఫ్యాషన్ వైస్పాషన్ కల్చరల్ కమిటీల ఇన్చార్జిల ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్, కాంప్లెక్స్ హెచ్ఎం డీప్లా రాథోడ్, ఏ ఏ పీ ఎస్ చైర్మన్ స్రవంతి, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ సిబ్బంది హాజరయ్యారు.

## బాధితుల కుటుంబాలకు త్వరలోనే పరిహార మందేలా చూస్తా!



**చిన్నశంకంపేట (ప్రజాజ్యోతి)** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని ఆయా గ్రామాలలో కూలిపోయిన ఇండ్లను తాసిల్దార్ మాలతి శనివారం పరిశీలించారు. మండలంలోని దరిపల్లి గ్రామంలో కూలిన ఇండ్లను పరిశీలించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు దృష్టికి తీసుకెళ్తామని బాధితులకు త్వరలో నష్టపరిహారం మనదేల చర్యలు తీసుకుంటామని బాధ్యత కుటుంబాలకు ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాలతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

## సీపీఎస్ ను రద్దు చేయాలి



**కొల్చారం (ప్రజాజ్యోతి ) ఆగస్టు 23 :** సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధరించి ఉద్యోగ,ఉపా ధ్యాయులందరికి వర్తింపచేయాలని కోరారు. శనివారం టీపీయు ఎస్ కొల్చారం మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్ చారికి వినతి అందజేశారు. కార్యక్రమంలో టీపీఎస్ కొల్చారం మండల అధ్యక్షులు సిద్ధు, జిల్లా బాధ్యులు శ్రీధర్ రెడ్డి, రాజేశ్వర్, రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న 8158 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి.

పెండింగ్ స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ తో పేద విద్యార్థుల చదువులు ఆగే ప్రమాదం

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్రోళ్ల మహేష్ టి రాజేష్

విద్యార్థుల పోరాటాల తోని సమస్యలు పరిష్కారం




**సంగారెడ్డి , ఆగస్టు 22 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల ఫ్లీజ్ దీక్ష భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు న్యూ బస్టాండ్ వద్ద పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఫీజు దీక్ష శిబిరాన్ని ప్రారంభం చేస్తున్న మాణిక్ గారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్, టీ.రాజేష్ లు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానంగా 8158 కోట్ల రూపాయలు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పరిస్థితి నేడు ఉంది అని వారు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కి విద్యార్థులపై చిత్తశుద్ధి ఉంటే విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి,పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువుకోవడం భారంగా మారింది అని వారు అన్నారు. విద్యా శాఖకు మంత్రిని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు,ప్రతి శాఖకు మంత్రి ఉన్నారు కానీ విద్యా శాఖకు మాత్రం ప్రత్యేక మంత్రి లేకపోవడం సిగ్గుచేటు,స్వయాన విద్యాశాఖ ముఖ్య మంత్రి వద్ద ఉంది.దానిని పర్యవేక్షించవలసిన సమయం లేకుండా విద్యారంగాన్ని గాలికి వదిలివేసిన పరిస్థితి నెలకొంది అని వారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల్లోని చిక్కుల్లో పెట్టిన పరిస్థితి నెలకొంది అని వారు రాష్ట్ర ప్రభుత్వం పైన ఆగ్రహం వ్యక్తం చేశారు శాతవాహన యూనివర్సిటీ లో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులతో నడుస్తున్న కోర్సులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మరియు తెలంగాణ రాష్ట్రానికి వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ప్రధాన డిమాండ్ గా ఈరోజు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని న్యూ బస్టాండ్ వద్ద ఫీజు దీక్ష నిర్వహించడం జరుగుతుంది అని వారు అన్నారు.దీక్షకు మద్దతు తెలుపుతూ సంఘీభావంగా వచ్చిన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తూ,రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పైన పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తాం అని తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్ , రిషి, రాఘవేంద్ర, వరుణ్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నుండి మాలపాడు గ్రామము వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

రోడ్డు పూర్తిగా ధ్వంసమై సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకునే వారు లేరా.



**సదాశివపేట ఆగస్టు 23 ప్రజాజ్యోతి:-** సదాశివపేట మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామము నుండి మొదలుకొని మాలపాడు గ్రామము వరకు గల తారు రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. సదాశివపేట నుండి సింగూరు ప్రాజెక్టు, బొబ్బిలిగామ, ఏటిగడ్డ సంగం, బుస్సారెడ్డిపల్లి, సింగూరు, పుల్కల్, మండలాల పరిధిలోని గ్రామాలకు ఈ రోడ్డు చాలా ప్రధానమైనది. అలాగే, జోగిపేట, సంగారెడ్డి, వట్టి పల్లి,అల్లాదుర్గం, తదితర మండలాలకు కూడా ముఖ్యమైంది. కానీ ఇంత ప్రాధాన్యత కలిగిన రోడ్డు ను ఎప్పటి కప్పుడు మరమ్మతులు చేపట్టాల్సిన తారు రోడ్డు ను నిర్మించటములో అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తిగా నిర్లక్ష్య వైఖరి చూపిస్తున్నారని ప్రజలు అంటున్నారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మోకాళ్ళ లోతు గుంతల్లో నిలిచిన నీరు కారణంగా ఎలా ప్రయాణించాలో తెలియని పరిస్థితుల్లో ఉన్నామని ప్రజలుచెప్పారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలు కూడా తీవ్ర సమస్యగా. మారాయని అంటున్నారు. ఈ ప్రాంతాన్ని ఏ మీడియా కూడా పట్టించుకోద ని విమర్శిస్తున్నారు. సంభందిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలని ,రోడ్డు కు మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉందని, ఇరువైపులగల ముళ్ళ పొదలు తొలగించాలని ప్రయాణీకులేదుర్కొంటున్న సమస్యలను తీర్చాలని ఈ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. ఫోటోలు.

# ,శ్రావణ మాస శనేశ్వరునికి శని అమావాస్య ప్రత్యేక పూజలు.



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు23.** శ్రావణ మాసం శని అమావాస్య మహోత్సవం సందర్భంగా వెల్మకన్న గ్రామంలో శ్రీ శనైశ్చరునికి ప్రత్యేక తైలాభిషేకాలు, ప్రత్యేక అర్చనలు పూజారు లు మురళి శర్మ, రవి ప్రసాద్ శర్మ, ఉమా శంకర్ శర్మ గార్ల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు మహా ద్రవ్యములచే అభిషేకం, తైలాభిషేకం శనైశ్చరునికి గోత్ర నామములచే అభిషేకం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి తహసిల్దార్ కృష్ణ మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు రాజేందర్ గ్రామ పరిసరాల ప్రజలు గ్రామాల భక్త జనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తీరు మారని టీచర్లు.పట్టించుకోని యం. ఈ . ఓ.



-ముని పల్లి ఆగస్టు 23 ,ప్రజా జ్యోతి ,పిల్లలు రెగ్యులరుగా పాఠశాలకు వచ్చి విద్యా బుద్ధులు నేర్చుకోవాలని ప్రతి రోజు చెప్పాల్సిన ఉపాధ్యాయులే రోజు పాఠశాలకు రాకుండా ఒకరిద్దరు గైరాజరుఅవు తున్నారు. కారణాలను అడుగుతే పొంతనలేని సమాధానాలు చెప్తుతున్నారు.ఈపద్ధతి మారాలని ప్రభుత్వాలు ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినా అవేమి ఇక్కడ అమలు కావట ము లేదనే చెప్పాలి.వివరాల్లోకి వెళ్ళితే మునిపల్లి మండల పరిధిలోని మల్లికార్జున పల్లి లో గల ఉన్నత,ప్రైమరీ పాఠశాలను శనివారము రోజున ప్రజాజ్యోతి సందర్శించింది.ఉన్నత పాఠశాలలో 8 మంది ఉపాధ్యాయులకు 6 గురు ఉపాధ్యాయులు హాజరయ్యారు.62 మంది విద్యార్థులకు 46 మంది విద్యార్థులు వచ్చారు. ప్రైమరి పాఠశాలలో 3 ఉపాధ్యాయులకు 1 ఉపాధ్యాయిని మాత్రమే వచ్చారు.50 మంది విద్యార్థులకు 39 మంది మాత్రమే వచ్చారు.విద్యార్థుల హాజరు శాతము ,ఉపాధ్యాయుల గైరాజరు పై ప్రధానోపాధ్యాయులు సంగమేశ్వర్ ను వివరణ కోరగా అసంపూర్తి సమాధాన మిచ్చారు.ప్రైమరీ పాఠశాలలో గల వినోద ఉపాధ్యాయిని నీ వివరణ కోరగా ఒకరు లీవ్,మరొక్కరు మీటింగుకి వెళ్లినట్లు తెలిపారు.విద్యార్థుల గైర్హాజరు పై ప్రశ్నిస్తే కూడా పొంతన లేని సమాధానాలు ఇచ్చారు. పరిస్థితి ఇలా ఉండడానికి కారణాలను విశ్లేషిస్తే మండల విద్యాధి కారి నిర్లక్ష్యమే కారణమనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## కెవిపియస్ పోరాటం ఫలితం.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మోర్గి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సువర్ణ.

క్షమాపణలు కాదు. ప్రభుత్వం తీవ్ర చర్యలు తీసుకోవాలి..

కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలులి




**కల్హే ర్/ నారాయణఖేడ్ 23. ఆగస్టుట ప్రజా జ్యోతి ఉ:** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం మోర్గి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సువర్ణ దేశ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి అవమానం చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని కెవిపియస్, డివైయఫ్ఐ సంఘులు పోరాటలు చేయడం జరిగింది.స్థానిక ప్రిన్సిపల్ చిత్రపటాన్ని మళ్లీ ఏర్పాటు చేసి క్షమాపణ కోరుతూ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించడం జరంగింది. ఈ సందర్భంగా కె.వి పి ఎస్. ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు మాట్లాడుతూ ఎవరు ఏ స్థాయి వ్యక్తులైన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ గారి పట్ల వివక్షతలు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే. వారు ఎంతటి వారి అయినా.చాలా తీవ్రమైన పరిమాణాలు ఎదుర్కోవలసి వస్తుందన్ని ఆయన అన్నారు. తప్పుచేసి క్షమాపణ చెప్పడం కాదు ఎవరైనా తప్పు చేస్తే కఠినమైన చర్యలు తప్పవని రాష్ట్ర ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు తక్షణం స్పందించి ఇప్పటికైనా ప్రిన్సిపల్ పైన కఠినమైన చర్య చేపట్టాలని డిమాండ్ చేశారు లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని. పలు సంఘాలకు చెందిన అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రజలు అభిమానులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కుల సంఘాలు అంబేద్కర్ వాదులు హెచ్చరించారు.

# ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తే వ్యాధులు దరి చేరవు





ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన నిర్మించుకోవాలి

సీజనల్ వ్యాధులపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

నార్సింగి మండల కేంద్రంలో సుడిగాలి పర్యటనల్లో కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మండ్ల పురోగతి, పల్లె దావకాన విస్తృత తనిఖీలు.

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రజాజ్యోతి ( నార్సింగి) ఆగస్టు 23 :** ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి సాధించాలని, ప్రజారోగ్య పరిరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. నార్సింగి మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిఆస్పత్రి లో ఉన్న మందుల గదికి వెళ్లి నిల్వ ఉన్న వివిధ రకాల మందులను ఆయన పరిశీలించారు. మందుల నిల్వల రిజిస్టర్, సిబ్బంది హాజరు పట్టిక, ఓపి రిజిస్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఆసుపత్రి నిర్వహణపై.వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు మందుల జాబితాను చూశారు. పక్కనే ఉన్న టీకాల గదిలోకి వెళ్ళి ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన పలు వ్యాక్సిన్లను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలోని ల్యాబోరేటరీ, ఇంజెక్షన్/ పరిశీలించారు. ఆస్పత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతాయని, గత నెలలో ఎన్ని జరిగాయని అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడుతూ వైద్య చికిత్సలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో వారి నుంచి అతి భారీ వర్షాలు పడటం జరిగినదని మూడు రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టినవని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటివ్యాధులు, విష జ్వరాలు సోకే అవకాశం ఉన్నందున అలాగే గ్రామ ప్రజలు ఇంటిని, ఇంటి ఆవరణ ను శుభ్రంగా ఉంచుకోవా లని, పంచాయతీ సెక్రటరీలు ఆశా కార్యకర్తలు గ్రామాలలో ప్రతి ఇంటిని సందర్శించి నీరు నిలువకుండ తొలగిస్తున్నారని దోమల లార్వాలను సమూలంగా నిర్మూలించిప్రజలకు అవగాహన కల్పిస్తున్నారనిదోమలు, ఈగలు వాలకుండా పరిశుభ్రంగా ఇంటిని ఉంచుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలనీ ప్రజలకు హితవు పలికారు.అనంతరం నర్సంపల్లి గ్రామంలో గ్రామ పారిశుద్ధ పనులను మరియు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులను, పల్లె దవకాన ను కలెక్టర్ పరిశీలించారు.తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మించుకోవాలని , ప్రభుత్వం దశలవారీగా బిల్లులు జమ చేయడం జరుగుతుందని పేదవారి సొంతింటి కల నెరవేర్చుకో వాలని చెప్పారు. నరస పల్లి గ్రామ పరిసరాలను పరిశీలిస్తూ మీరు నిల్వ ఉన్న ప్రదేశాలను వెంటనే తొలగించాలని దోమలు పుట్టకుండా కుట్టకుండా చూడాలని దోమల లార్వాలను నిషేధించి ఫ్రైడే డ్రై డే సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పల్లె దావకానను పరిశీలించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సమయపాలన పాటించాలని రోగులతో మర్యాదగా మెలగాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శని అమావాస్య వేడుకలు

హాజరైన రాష్ట్ర మంత్రి దామోదర్

వైభవంగా జేష్టాదేవి-శనైశ్వర కళ్యాణం

ఆలయంలో ప్రముఖుల సందడి

**జహీరాబాద్, ఆగస్ట్ 23( ప్రజా జ్యోతి న్యూస్)** జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతున్న బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో శని అమావాస్య వేడుకలు, శ్రావణమాసం ముగింపు ఉత్సవాలు వైభవంగా భక్తిశ్రద్ధలతో ముగిశాయి. శని అమావాస్య వేడుకలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ వైదిక మంత్రోచ్చారణల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం శనైశ్వర స్వామిని దర్శించుకుని తైలాభిషేకం, శని మహా యజ్ఞంలో పాల్గొని పూర్ణాహుతి చేశారు. శని పూజ అనంతరం ఆలయంలో జ్యోతిర్లింగా లను దర్శించుకుని రుద్రాభిషేకం, మహా మంగళహారతి చేశారు. దత్తాత్రేయ స్వామి, పంచ వృక్షాలను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. యజ్ఞం అనంతరం జ్యేష్టా దేవి సమేత శనైశ్వర స్వామి వారికి కళ్యాణం శాస్త్రోక్తం జరిగింది. స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను జహీరాబాద్ కు చెందిన అల్లాడి జ్యోతిలక్ష్మి బక్కయ్య గుప్తా దంపతులు



సమర్పించారు. కాగా ఉదయం 4:30 గంటలకు ఆలయ నిర్మాణ ధాత గాలి అనిల్ కుమార్ సుగంధ ద్రవ్యాలతో తైలాభిషేకం, మహ మంగళారతి నిర్వహించి భక్తులకు దర్శన అవకాశాన్ని కల్పించారు. ఆలయంలో ప్రముఖుల సందడి : శని అమావాస్య సందర్భంగా దత్తగిరి మహా రాజ్ ఆశ్రమంలో వివిధ ప్రాంతాల భక్తులతో సందడి నెలకొంది. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మఠం బిక్షపతి, నరోత్తం, జహీరాబాద్ డిఎస్పి సైదా, జహీరాబాద్, సంగారెడ్డి, నారాయణఖేడ్, రాయికోడ్, ఝరాసంగం, బీదర్ తదితర ప్రాంతాలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.

## మహాధర్నా ను విజయవంతం చేయాలి




**మెదక్ హవెలి ఘన్ పూర్ (ప్రజాజ్యోతి ) ఆగస్టు 23 :** పెన్షన్ విద్రోహ దినం ఇందిపార్క్ వద్ద మహాధర్నా కార్యక్రమంను విజయవంతం చేయ్యాలని పిఆర్ టియుటి ఎస్ హవేలీ ఘనపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలో శనివారం గోడపత్రికను ఆవిష్కరించారు. మేని ఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సి.పి.ఎస్.ను రద్దుచేసి ఓ.పి.ఎస్.ను పున:రుద్దించాలి. సెప్టెంబర్ 1 న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ధర్నాకు నల్ల టీ షర్ట్ మరియు మహిళ ఉపాధ్యాయులు నల్ల సారీ తో హాజరై నిరసన తెలుపుతూ మహాధర్నా విజయవంతం చేయాలని హవేలీ ఘనపూర్ మండల అధ్యక్షులు సుభాష్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి ఘనపూర్ మండలము లోని వివిధ పాఠశాలలో ఘనపూర్ నాగపూర్ , డైట్ కళాశాలలో ఆవరణలో మహా ధర్నా గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుభాష్ రెడ్డి నరేందర్ రెడ్డి రాజు, సంతోష్ , మధు రాజేందర్ రెడ్డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంజనాద్రి మహా పాదయాత్రకు పేటలో ఘన స్వాగతం.

పేట రామాలయంలో భజనలు ప్రత్యేక పూజలు..

కొప్పుల్ ఉమా సంగమేశ్వర ఆలయానికి చేరుకున్న పాదయాత్ర....



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ మాసాన్ పల్లి అంజనాద్రి క్షేత్ర నుండి శనివారం కిషోర్ పంతులు ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్రకు పెద్ద శంకరంపేటలో రామాలయం వద్ద ఘన స్వాగతం పలికారు.. మాసాన్ పల్లి అంజనాద్రి క్షేత్రం నుండి ప్రారంభమైన మహా పాదయాత్ర లో శ్రీరాముడు. హనుమాన్ విగ్రహాలతో పెద్ద శంకరంపేట పట్టణపుర వీధుల గుండా ఊరేగింపుగా రామాలయానికి చేరుకున్నారు. పేట రామాలయంలో భక్తులు అధిక సంఖ్యలో ప్రత్యేక భజనలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద శంకరంపేట నుండి సైతం గ్రామ పెద్దలు యువకులు హిందూ సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పాదయాత్రలో పాల్గొని కొప్పుల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు.. ద్వాదశ జ్యోతిర్లింగాల ఆలయం వద్ద భక్తులందరికీ రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యల్పహారం తెరిటి విందు భక్తులందరికీ అందజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి.. మోచి గంగారాం.. రామలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరీ కనకరాజు.. గ్రామ పెద్దలు హిందూ సంఘాల బాధ్యులు జంగం శ్రీనివాస్ మురళి పంతులు.. సుభాష్ గౌడ్ కందుకూరి రవీందర్.. శ్రావణ్ కుమార్.. సంతోష్ కుమార్ సతీష్ గౌడ్ రవి వర్మ సురేష్ అధిక సంఖ్యలో యువకులు అధిక సంఖ్యల హిందూ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు...

# నారీ శక్తి. ప్రయాణ భద్రత.







కెరీర్ గైడెన్స్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్..

ముఖ్య అతిథులు

నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్. పి సంజీవరెడ్డి.

సబ్ కలెక్టర్ ఉమా హారతి..

**కల్హే ర్./ నారాయణఖేడ్ 23 ఆగస్టు ప్రజా జ్యోతి...** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని 875 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందించడంతోపాటు కెరీర్ గైడెన్స్ ప్రయాణ భద్రత. నారీ శక్తి తదితర అంశాలపై అవగాహన నిర్వహించడానికి వచ్చేసిన శాసనసభ్యులు నారాయణఖేడ్ డాక్టర్ పి. సంజీవరెడ్డి సంగారెడ్డి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ పారితోష్ పంకజ్ ఐపీస్ , ఉమా హారతి సబ్ కలెక్టర్ గారు, డిగ్నిటీ డ్రైవ్ ఫౌండేషన్ చైర్మన్ రినీ గ్రాస్ . పి. అనుపమ రెడ్డి ఉమెన్స్ చైల్డ్ రైట్స్ అడ్వకేట్ పాఠశాల సమాజాభివృద్ధి సాధ్యమని అందుకోసం తాను కృషి చేస్తుంటానని నారాయణఖేడ్ ప్రాంత విద్యార్థులు అన్ని రంగాలు ముందున్నారని అందుకే ఓపెన్ డిగ్రీ ఐటిఐ లాంటి కళాశాల కోసం కృషి చేస్తున్నానన్నారు . పాఠశాలలో చదవడం నాకు ఆనందంగా ఉందని మీరంతా ఉన్నత స్థాయికి ఎదగాలని డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు.

వివిధ స్వచ్ఛంద సంస్థలు మరియు డిగ్రీ ఫౌండేషన్ రావడానికి కృషి చేసిన చంద్రశేఖర్ ఆచార్య కృషిని ప్రశంసించారు. సంగారెడ్డి జిల్లా సపెండెంట్ ఆఫ్ పోలీస్ పారితోష్ పంకజ్ మాట్లాడుతూ విద్యార్థులు షారికం సుదీర్ఘంగా ఉండి ఆత్మ చేతన్యంతో అన్ని విషయాలు ముందు ఉండాలని రోడ్డు రవాణా భద్రతలను మరియు డ్రగ్స్ లాంటి వాటిని పట్ల జారుతూ జిల్లా ఎస్పీ దూరంగా ఉండాలని సూచించారు. సబ్ కలెక్టర్ ఉమా హారతి మాట్లాడుతూ ఈ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని అందుకు మీరంతా ఉన్నత విద్యావంతులు కావాలని సబ్ కలెక్టర్ ఉమా హారతి విద్యార్థులతో తెలిపారు . విద్యార్థి దశలోనే తమ శక్తి సామర్థ్యాలను చాటుతూ ప్రతిభను పెంపొందించుకోవాలని వారు సూచించారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలను మెచ్చి డిగ్నిటీ డ్రై ఫౌండేషన్ చైర్మన్ రేణిగ్రేస్ గారి మిత్రబృందం 30 వేలను పాఠశాలకు బహుమానంగా అందించారు.అదేవిధంగా అమ్మాయిలకు ఆరోగ్య సామాగ్రిని అందించారు . రాబోవు రోజుల్లో పాఠశాలను దత్తత తీసుకుంటామని ఈ సందర్భంగా డిగ్నిటీ ఫౌండేషన్ వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటరెడ్డి. సి.ఐ శ్రీనివాస్ రెడ్డి .ఎస్సై విద్యా చరణ్ రెడ్డి తోపాటు నాయకులు ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ,వెంకటరావు రాజశేఖర్ దన్సింగ్, సంగ్రామ్ రాజయ్య జయపాల్ రెడ్డి విద్యార్థి విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 24న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక




**జహీరాబాద్, ఆగష్టు 23( ప్రజా జ్యోతి న్యూస్)** రాయికోటి నరసింహులు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ ల సమన్వయంతో ఎన్ కన్వెన్షన్లో హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు, సంగారెడ్డి జిల్లా ఇంచార్జి జలదంకి నర్సింగ్ రావు మాదిగ మాట్లాడుతు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుండే వికలాంగులకు రూ 4000 ఉన్న పెన్షన్ రూ.6000 చేస్తామని, అలాగే వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు మరియు ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 2016 నుండి 4000 పెంచుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారం పీఠం మీద కూర్చో గానే ఇచ్చిన హామీలను మరచిపోయి మోసం చేసిందని ప్రతిపక్ష హోదాలో ఉన్న పార్టీలు కూడ అధికారంలో ఉన్న పార్టీలను ప్రశ్నించక పోవడం ఇద్దరు కుమ్మక్కై పెన్షన్ దారులను మోసం చేస్తుందని అందులో భాగంగానే వికలాంగుల పక్షన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు జహీరాబాద్ పట్టణానికి విచేస్తున్న సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గము నుండి వికలాంగులు వృద్ధులు వితంతువులు మరియు పెన్షన్ దారులు అందరూ ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో వాసిమా బేగం, బిస్మిల్లా, శోభారాణి, అబ్రహం మాదిగ, రాచందర్ మాదిగ ఉల్లాస్ మాదిగ, జయరాజ్ మాదిగ, సుకుమార్ మాదిగ, మోహన్, మనోజ్ మాదిగ, పద్మారావు మాదిగలు తదితరులు పాల్గొన్నారు

## బర్దిపూర్ ఆశ్రమంలో శ్రాణమాసం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న

బిజెపి సీనియర్ నాయకురాలు జ్యోతి పండాల్



**జహీరాబాద్, ఆగష్టు 23( ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గం ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ ఆశ్రమంలో శ్రావణమాసం ముగింపు శని అమావాస్యను పురస్కరించుకొని బర్దిపూర్ ఆలయంలో వెలసిన శనేశ్వరుని దర్శించుకునీ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అలాగే శ్రీశ్రీ అవధూత గిరి మహా రాజు గారి మరియు శ్రీశ్రీ సిద్దేశ్వర స్వామి గారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రాయి కోటి నరసింహులు, శివరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం ముగింపు సందర్భంగా శ్రీ నవ నాథ సిద్దేశ్వర ఆలయంలో అన్నదాన కార్యక్రమం



పాల్గొన్న మాజీ సర్పంచ్

జట్గొండ మారుతి

**జహీరాబాద్,ఆగష్టు 23(ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం మల్గి గ్రామంలో శ్రావణమాసం ముగింపు సందర్భంగా శ్రీ నవనాథ సిద్దేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయానికి చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించి అన్న ప్రసాదం స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి ఆలయ కమిటీ సభ్యులు వాసు జైపాల్ రెడ్డి కృష్ణ రెడ్డి తుకారాం బాబు అంబేజీ జగన్నాథ్ గౌడ్ మహేష్ నాగేష్ సాయినాథ్ గోవర్ధన్ రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంర్ఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి.



**కల్హే ర్. 23. ఆగస్టుట ప్రజా జ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం తుర్కపల్లిలి గ్రామానికి చెందిన బేగరి భూమయ్య గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 30,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి గారులి వారితో పాటు బారసా మండల పార్టీ అధ్యక్షులు తుర్కాపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ పరమేశ్ గారు మరియు టిఆర్ఎస్వి నాయకులు రెడ్డి, చింటూ నరేష్, రాజు ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దు

తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** రానున్న వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కల్పించకూడదని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ నిర్వాహకులకు సూచించారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాలులో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన మండప నిర్వాహకులతో సిఐ జాన్ రెడ్డి, ఎస్సై లింగం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇతర శాఖల అధికారులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తూప్రాన్ డీఎస్పీ హాజరై మాట్లాడారు వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ముందుగా పోలీస్ శాఖ వారు రూపొందించిన గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తదుపరి అనుమతి పొందిన ఆన్లైన్ దరఖాస్తును స్థానిక స్టేషన్లలో అందించాలన్నారు. గణేష్ ఏర్పాటును మొదలుకొని, నిమజ్జనం వరకు ఆన్లైన్ దరఖాస్తులో పేర్కొన్న ప్రక్రియకు అనుగుణంగా నిబంధనలు పాటించాలని స్పష్టంగా తెలిపారు. మండపాల వద్ద ఇద్దరు వ్యక్తులు తప్పనిసరిగా ఉండాలని, దీంతోపాటు నిఘా నేత్రాలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా ఎలాంటి అవాంఛనీయ లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదన్నారు. నిషేధిత డీజేను నిబంధన ఉల్లంఘించి ఉపయోగిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**విద్యుత్ తీగలతో జాగ్రత్త: ఏ.డి**

గణేష్ మండపాల ఏర్పాటు సమయాల్లో యువత, నిర్వాహకులు విద్యుత్ శాఖ అధికారుల అనుమతి పొందాలని, వారి ప్రమేయం లేకుండా విద్యుత్ జోలికి వెళ్లకూడదు. ఒకవేళ అనుభవం కలిగిన వ్యక్తులు మండపంలో కరెంట్ సరఫరా ఏర్పాట్లు చేసేటప్పుడు కరెంట్ తీగలతో జాగ్రత్తగా ఉండాలని విద్యుత్ శాఖ ఏడి రమణారెడ్డి సూచించారు.

**ప్రజలకు ఇబ్బందులు తలెత్తనివోద్దు: ఏం.సి**

గణేశున్ని పట్టణ ప్రాంతంలో ఏర్పాటుకు ముందు వారి వివరాలు నమోదు చేయాలని, అదేవిధంగా గణేశుని ఏర్పాటు ప్రదేశాల్లో



ఏవైనా అసౌకర్య వంతంగా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలి. తక్షణమే సిబ్బందితో మురుగు, మురికి తదితర వాటిని శుభ్రం చేయిస్తాం. అదేవిధంగా మండపాల ఏర్పాటు రోడ్లపైకి రాకుండా చూసుకోవాలని, అంబులెన్స్, అగ్నిమాపక, మునిసిపల్ తదితర వాహనాలకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తనివద్దని మున్సిపల్ కమిషనర్ రామ్ చరణ్ రెడ్డి పేర్కొన్నారు.

**జాగ్రత్తలు తప్పనిసరి: తహసిల్దార్**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, మండపాల వద్ద మద్యం సేవించడం, మత్తు పదార్థాలు స్వీకరించడం వంటివి చేయకూడదు. విగ్రహ మజ్జనం సమయాల్లో శోభయాత్ర మొదలుకొని, ముగిసే వరకు యువత, మండప నిర్వాహకులు మద్యం సేవించి చెరువులోకి వెళ్లకూడదని, నిమర్జనం సమయాల్లో జాగ్రత్తలు పాటించాలని తహసిల్దార్ శ్రీనివాస్ సూచించారు.

**డయల్ 100ను సంప్రదించండి: సీఐ,ఎస్సై**

గణేష్ మండప నిర్వాహకులు ఆన్లైన్ దరఖాస్తులో పేర్కొన్న విధంగా తప్పనిసరి నిబంధనలు పాటించాలి. నిషేధిత డిజె సౌండ్లను ఉపయోగించరాదు. భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి. శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఉపేక్షించబోయేది లేదు. ఇబ్బందులకు గురిచేసిన, గురైన, డయల్ 100 ను సంప్రదించాలని సిఐ జాన్ రెడ్డి, ఎస్సై లింగం స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నిర్వాహకులు, యువకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వంట గ్యాస్ సిలిండర్లు సప్లై చేస్తున్న ఏజెన్సీలు...

- సివిల్ సప్లై అధికారులు మామూళ్లతో సరిపెట్టుకొని ఎక్కడ ఏం జరుగుతుందో తెలియని దుస్థితి నెలకొంది అంటున్న ప్రజలు
- పారిశ్రామిక ప్రాంతంలో ఈ హోటల్ అయినా ఎక్కడైనా సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేసిన దాఖలాలు లేవు?



**మనోహరాబాద్, ఆగస్టు 22 ( ప్రజా జ్యోతి )** గ్యాస్ ఏజెన్సీలో వైన్ షాప్ వద్ద మద్యం సేవించి మిట్ట మధ్యాహ్నం కళ్లకల్ గ్రామంలో ఇంటింటికి శనివారం, సిలిండర్లు సప్లై చేస్తున్న దృశ్యం వైన్ షాప్ వద్ద టాటా మోటార్ వెహికల్ లో సిలిండర్ సప్లై చేసే ఏజెన్సీ మోటార్, ప్రజా జ్యోతి కెమెరా దృశ్యానికి చిక్కింది. పట్టపగలు వివిధ కంపెనీలకు సంబంధించిన వంట గ్యాస్ సిలిండర్లు సప్లై చేస్తూ ఇతర రాష్ట్రాలకు చెందిన కొందరు వ్యక్తులతో ఏజెన్సీలు తక్కువ ఖర్చుతో పనిచేయించుకుంటూ హిస్టారీకుల వాడుకుంటున్నారని కళ్లకల్, గ్రామ మహిళలు పలు గ్యాస్ ఏజెన్సీలపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ డెలివరీ పేరుతో ఏం జరుగుతుందో అన్న భయాందోళనతో గ్రామ మహిళలు జంకుతున్నారు. సివిల్ సప్లై అధికారులకు చిత్తశుద్ధి లేకనే ఇలాంటి వ్యవహారాలు జరుగుతున్నాయని సమయపాలన పాటించని గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని సివిల్ సప్లై అధికారులపై గ్రామ మహిళలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా సివిల్ సప్లై అధికారులకు బుద్ధి జ్ఞానం ఉంటే సప్లై చేసే గ్యాస్ ఏజెన్సీలకు సమయపాలన కేటాయించాలని లేనియెడల వంటగ్యాస్ సప్లై పేరుతో ఏమైనా అరాచకం జరుగుతే సివిల్ సప్లై అధికారులు అదే బాధ్యత ఉంటుందని మహిళలు మండిపడుతున్నారు. అధికారులు పారిశ్రామిక ప్రాంతం కావడంతో జీతాలకు పని చేస్తున్నారా లేక గ్యాస్ ఏజెన్సీలతో కుమ్మక్కై బత్యాలతో పనిచేస్తున్నారని పలువురు మహిళలు విమర్శిస్తున్నారు. ఇదిలా ఉంటే మహిళల పట్ల పాలనాధికారి పాలన గాడి తప్పుతుందని పలువురు మహిళలు వంట గ్యాస్ ఎప్పుడు సప్లై చేయాలో తెలవని పరిస్థితిలో ఉన్నారా అని విమర్శిస్తున్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ పెండింగ్ ఫీజులు విడుదల చేయాలి

తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణ



**జహీరాబాద్,ఆగస్టు 23( ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ ఫీజులు ప్రభుత్వం విడుదల చేయాలనీ తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణ ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. శనివారం సంగారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 237 పాఠశాలలో 25,000 మంది విద్యార్థులు ఈ పథకంలో భాగంగా చదువు తున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో నాణ్యమైన విద్య పేద విద్యార్థులకు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నిరుగారి పోతుంది అన్నారు. ప్రతి సంవత్సరం విడుదల చేయాల్సిన ఫీజుల బకాయిలు గత రెండు సంవత్సరాలనుండి ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల ప్రైవేట్ యాజమాన్యలు విద్యార్థులకు ఇవ్వాల్సిన బుక్స్, యూనిఫామ్, బస్సు సౌకర్యం కల్పించక పోవడం వల్ల తల్లితండ్రులు డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బకాయిలు 200 కోట్ల రూపాయలు విడుదల చేయాలనీ లేకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చింతల సాయి కుమార్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో సిబ్బంది నిర్లక్ష్యం

అస్వస్థతకు గురైన పిల్లలు



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 23:** అంగన్వాడి కేంద్రంలో టీచర్,ఆయా,నిర్లక్ష్యంతో విద్యార్థులు అస్వస్థత గురైన చేదు సంఘటన రత్నాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది,శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామం లో అంగన్వాడి కేంద్రంలో ఎలుక పడ్డ నీళ్లు తాగి పిల్లలు అస్వస్థత గురయ్యారు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం త్రాగునీటి బిందెలో ఎలుక పడింది అని అది చూసుకోకుండా పిల్లలు తాగారు అని, తర్వాత గమనించిన సిబ్బంది విద్యార్థులను నర్సాపూర్ ఏరియా హాస్పిటల్ తీసుకెళ్లి చికిత్స చేయించారని తెలిపారు,అంగన్వాడీ టీచర్,ఆయా నిర్లక్ష్యంతోనే ఇలాంటి చేదు ఘటన చోటు చేసుకుందని వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు,సంఘటన స్థలానికి వచ్చిన ఐసిడిసి,సిడిపిఓ హేమ భార్గవి గ్రామస్తులతో,అంగన్వాడి సిబ్బందితో మాట్లాడి విషయం తెలుసుకున్నారు,వారిని సంఘటన పై వివరణ కోరగా ,, తాగునీటిలో ఎలుక పడడం నిజమేనని,అంగన్వాడి టీచర్ కు,ఆయాకు మెమో ఇచ్చామని,ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి,వారిపై చర్య తీసుకుంటామని చెప్పారు

# నిండు ప్రాణాన్ని బలి తీసిన మైనింగ్ లారీ













బైక్ పై వెళ్తున్న రైతును లారీ
ఢీకొనగా అక్కడికక్కడే రైతు మృతి
గుంతపల్లిలో శివారులో ఇష్టానుసారంగా మైనింగ్ వ్యాపారం
అతివేగం అజాగ్రత్తగా నడపడం ప్రమాదానికి కారణం
అధికారుల నిర్లక్ష్యంపై రెండు గ్రామాల వాసుల ఆవేదన
రోడ్లు ధ్వంసం రైతు మృతి- ప్రజల్లో ఆగ్రహం.
ఎస్పై సోమేశ్వరి

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని గుంతపల్లి గ్రామ శివారులో గత మూడు సంవత్సరాలుగా అసైన్మెంట్ భూముల్లో ప్రభుత్వ అనుమతులతో మైనింగ్ వ్యాపారం కొనసాగుతోంది. మైనింగ్ కారణంగా గుంతపల్లి గ్రామం గుండా రోజంతా లారీలు అధిక లోడుతో తిరుగుతుండటంతో రహదారులు పూర్తిగా పాడైపోయాయి. వాహనదారులు, రైతులు, గ్రామంలోని ఇళ్లవారు మృతి శనివారం ఉదయం పొలానికి బైక్ పై వెళ్తున్న రైతును వేగంగా వచ్చిన మట్టి లారీ ఢీకొట్టింది. డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనతో స్థానికుల ఆగ్రహం మరింత పెరిగింది. నిరంతరం మైనింగ్ వాహనాలు నడవడంతో శంకర్పల్లి రహదారి పూర్తిగా దెబ్బతిన్నది. రాత్రింబవళ్లు తేడా లేకుండా లారీలు తిరుగుతుండటంతో ప్రజల రాకపోకలు ఇబ్బందులు అవుతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లవారికి రోజూ మట్టి దూళి, శబ్ద కాలుష్యం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల నరకయాతన ప్రజలు పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మైనింగ్ అనుమతులు ఎప్పటివరకు ఇచ్చారు? ఎంత మట్టి తీయాలి, లారీలు ఎంత లోడుతో వెళ్లాలి? గ్రామస్తుల సమస్యలను పరిగణనలోకి తీసుకుంటున్నారా లేదా? ఈ అంశాలపై ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇష్టానుసారంగా మైనింగ్ వ్యాపారం ప్రజల ఆరోగ్యం, రోడ్ల పరిస్థితి, రైతుల ఇబ్బందులు పట్టించుకోకుండా మైనింగ్ వ్యాపారులు తమ ఇష్టానుసారంగా లారీలు నడిపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలింపులు సాగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మైనింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్థులు గాజులగూడెం, గుంతపల్లి గ్రామాల ప్రజలు - ఇప్పటికైనా ఉన్నతాధికారులు మైనింగ్ అనుమతుల పరిస్థితిని పరిశీలించి, రోడ్ల దుస్థితిని సరిచేసి, నిబంధనల ప్రకారం మైనింగ్ కొనసాగించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అన్న అడుగు జడలో తమ్ముడు .

## రక్తదానం చేసిన ప్రముఖ సామాజిక సేవకర్త ఓం రమేష్...

రాజస్థాన్ లో రక్తదానం చేసిన ప్రముఖ సామాజిక సేవ కర్త ఓం ప్రకాష్ గారి తమ్ముడు ఓం రమేష్ సాఫ్ట్వేర్ ఇంజనీర్.




**కల్వ ర్. 23. ఆగస్టుట ప్రజా జ్యోతిః** అన్నతమ్ముళ్లకు అభివందనాలు తెలుపుతున్న అభిమానులు నాగల్ గిద్ద మండల పరిధిలోని ఉటుపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కర్త ఓం ప్రకాష్ గారి తమ్ముడు రమేష్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా రాజస్థాన్ రాష్ట్రంలో ఉద్యోగం చేస్తున్నారు. రాజస్థాన్ రాష్ట్రంలో ఓ వ్యక్తికి రక్తం అవసరం ఉందని చెబితే వెను వెంటనే స్పందించి ఆపద్బాంధవుడిలా హాస్పిటల్ కు వెళ్లి రక్తం అందించి ఓ ప్రాణాన్ని కాపాడిన రమేష్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ కు ఎందరో కృతజ్ఞతలు తెలిపారు.

## గణేష్ ఉత్సవాలపై సమన్వయ సమావేశం



**రాయికోడ్ ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)** గణేష్ చతుర్థి ఉత్సవాల సందర్భంగా శనివారం ఎంపీడీవో కార్యాలయంలో మండల అన్ని శాఖల అధికారులతో కలిసి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. రానున్న గణేష్ నవరాత్రులు, నిమజ్జనం సందర్భంగా ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షరీఫ్, ఎస్ఐ చైతన్య కిరణ్, రెవెన్యూ, హెల్త్ డిపార్ట్మెంట్, విద్యుత్ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**అందోలు, ఆగస్టు 23, (ప్రజా జ్యోతి):** మండలంలోని కన్సాన్ పల్లి గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం అన్నప్రసాద వితరణ చేపట్టారు. శ్రావణ మాసం ముగింపు సందర్భంగా కన్సాన్ పల్లి ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో హనుమాన్ మందిరం వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గడిచిన నెల రోజులుగా ఆలయంలో ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా ఆలయం వద్ద ప్రతీ సంవత్సరం అన్నప్రసాద వితరణ చేయడం ఆనవాయితీ గా వస్తుంది. ఈ సంవత్సరం శ్రావణ మాసంలో ఈ శనివారం చివరి రోజు కావడంతో ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ నిర్వహించడానికి కన్సాన్ పల్లి ట్రాక్టర్ యూనియన్ ముందుకు వచ్చింది. సాయంత్రం మొదలైన అన్న ప్రసాద వితరణ రాత్రి వరకు కొనసాగింది. అంతకు ముందు యూనియన్ సభ్యులు ఆంజనేయ స్వామి ఆలయంలో ఆనంద్ పూజారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు రామన్నగారి కిష్టయ్య, ఉపాధ్యక్షులు తలారి పెంటయ్య, మొరబోయిన ఈశ్వర్, రామన్నగారి దత్తు, చాకలి ఆశయ్య, దుర్గయ్య, నవీన్, ప్రశాంత్, క్రిష్ణ, సంతోష్, క్రిష్ణమూర్తి, కిట్టు, శివ, నాని, మహేష్, ప్రవీణ్, కిరణ్, సంతు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ప్రధాన కార్యదర్శిగా అందోల్ మల్లేశం



**అందోలు, ఆగస్టు 23, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ప్రధాన కార్యదర్శిగా ఆందోల్ మల్లేశం నియమితులయ్యారు. భారత జాతీయ మానవ హక్కుల కమిషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 23న నిర్వహించిన జాతీయ సెమినార్ సందర్భంగా ఆందోల్ మల్లేశం ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ప్రధాన కార్యదర్శిగా తనను నియమించడం సంతోషంగా ఉందని, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పోరాడే బాధ్యతను మరింత విస్తరించేందుకు ఈ అవకాశం అక్కరకు వస్తుందని, తాను చేపట్టిన బాధ్యతతో బలహీన వర్గాల ప్రజలకు మరిన్ని ఉత్తమ సేవలు అందిస్తానని పేర్కొన్నారు.

# నూతన ప్రత్యేక ఫీల్డ్ అసిస్టెంట్ నియమించాలని డిఆర్డిఏ పిడికి వినతి పత్రం.

**అల్లాదుర్గం ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. అల్లాదుర్గం మండల పరిధిలోని గొల్ల కుంట తండా నూతన పంచాయతీకి నూతన ఫీల్డ్ అసిస్టెంట్ నియమించాలని కోరుతూ శనివారం డిఆర్డిఏ జిల్లా అధికారి శ్రీనివాస్ రావు కు గొల్ల కుంట పంచాయతీ నాయకులు జైపాల్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లాదుర్గం ఉమ్మడి గ్రామపంచాయతీ ఉన్నప్పుడు నియమితులైన ఫీల్డ్ అసిస్టెంట్ దేవ సోత్ సక్కుబాయి ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్నారని, అల్లాదుర్గంతో పాటు గొల్ల కుంట తండా పంచాయతీ, నడిపి తాండ పంచాయతీ కి, ఒకరే ఫీల్డ్ అసిస్టెంట్ మూడు పంచాయతీలకు కొనసాగడం వల్ల పని భారం ఎక్కువ అవడంతో సరిగా పనులు నిర్వహించలేకపోతున్నారని , ఆమెపై అనేక ఆరోపణలు ఉన్నాయని, రెండు మూడు సార్లు గతంలో అక్రమాలకు పాల్పడితే విధుల్లో నుంచి తొలగించడం జరిగిందని రాజకీయ నాయకుల పలుకుబడి, అండదండలతో మళ్ళీ తిరిగి విధుల్లో చేరిందని, ఇష్టం సారంగా విధులు నిర్వహిస్తున్నారని అక్రమ సంపాదకు అలవాటు పడి ఇష్టం సారంగా విధులు నిర్వహిస్తున్నారని, ఉపాధి కూలీలకు ఇబ్బందులకు గురిచేస్తుందని, వెంటనే గొల్ల కుంట పంచాయతీ నుండి తొలగించి నూతన ప్రత్యేక ఫీల్డ్ అసిస్టెంట్ నియమించాలని జిల్లా అధికారి ఇచ్చిన వినతిపత్రంలో కోరారు.



# ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**అల్లాదుర్గం ఆగస్టు 23 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ చేపట్టిన నివేదికలపై మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ప్రజావేదిక నిర్వహించారు. డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు సమక్షంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో 2024-25 సంవత్సరానికి గాను 6 కోట్ల 96 లక్షల 58 వేల పనులకు గాను సామాజిక తనిఖీ చేపట్టగా డిఆర్పిలు అన్ని గ్రామాల తనిఖీ నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధి హామీ సిబ్బంది మాస్టర్లలో సంబంధిత ఉపాధి హామీ ఉద్యోగులు రూల్ కాల్ చేయకపోవడం, హాజరు లేకుండా వేతనాలు చెల్లింపులు, మాస్టర్ హాజరు తప్పిదాలు, పనుల నేమ్ బోర్డ్స్, సరైన రిజిస్టర్ల మెయింటెనెన్స్ చేయకపోవడం, తదితర కారణాల వల్ల పలువురి సిబ్బందిపై రికవరికి ఆదేశించినట్లు తెలిపారు. 16 పంచాయతీలకు గాను 69 వేలు రికవరీ, 19 వేలు పెనాల్టీ విధించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీహరి, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీఓ సుధాకర్, గ్రామ కార్యదర్శులు, టి ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.



# శ్రావణమాసం చివరి రోజు కావడంతో భక్తులతో కిటకిటలాడిన భగలాముఖి శక్తిపీఠం!

భక్తులకు అన్నదానం నిర్వహించిన పబ్బ రమేష్ గుప్త - స్వరూపరాణి కుటుంబసభ్యులు!!

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 23:** దేశంలోనే అత్యంత శక్తిపీఠాలలోనే ఒకటైన శివ్వంపేట లోని శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య పర్వదినం సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహించారు. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల ,శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామార్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది.శ్రావణమాసం చివరి రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల చెందిన భక్తులు వచ్చి అమ్మవారి భక్తులతో శ్రీబగలాముఖీ శక్తిపీఠం కిటకిటలాడింది. బగలాముఖీ శక్తిపీఠం స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త - స్వరూప రాణి పుణ్యదంపతులు, తాజామాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త - స్వాతి పుణ్య దంపతులు,శ్రావణమాసం చివరి రోజు కావడంతో వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మరియు బగలాముఖి అమ్మవారి శక్తిపీఠం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బైకును టిప్పర్ ఢీ కొట్టగా రైతు మృతి

అతివేగం అజాగ్రత్తగా టిప్పర్ నడపడం వల్లే ఈ ప్రమాదం

ఎస్ఐ సోమేశ్వరి



**కొండాపూర్ ప్రజా జ్యోతి** టిప్పర్ బైక్ ఢీకొని ఒక్కరు మృతి చెందిన సంఘటన శనివారం గుంతపల్లి శివారులో జరిగింది. సంఘట వివరాలు మీడియాతో సిఐ సుమన్ కుమార్, ఎస్సై సోమేశ్వరి వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... శంకర్పల్లి మండలం గాజులగూడ గ్రామానికి చెందిన కె. రాములు (50) గ్రామ శివారులో ఉన్న తన పొలానికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో గుంతపల్లి గ్రామ శివారులో తను నడుపుతున్న ఫ్యాషన్ ప్లస్ మోటార్ సైకిల్ నంబర్ టిజి 07 ఎఫ్ 1873 ను ఎదురుగా వస్తున్న టిప్పర్ నెంబర్ టీఎస్ 12 యూడి 3685 గల దాని డ్రైవర్ తన టిప్పర్ ను అతి వేగంగా, అజాగ్రత్తతో నడుపుకుంటూ రాములు యొక్క మోటార్ సైకిల్ ను ఢీకొన్నారు. వాహనదారుడు రాములు అక్కడికక్కడే మరణించాడని తెలిపారు. ఈ విషయము తన కొడుకు అయినా కొత్తగొల్ల మహేందర్ తెలుసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుని అదుపులోకి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సోమేశ్వరి తెలిపారు.

## గణేష్ ఉత్సవాల భాగంగా శాంతి కమిటీ నిర్వహణ.

శాంతిని భంగం కలిగించకుండా గణపతి నవరాత్రులను నిర్వహించుకోవాలి.

సిఐ సుమన్ కుమార్.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మల్కాపూర్ చింతల్ ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో శనివారం కొండాపూర్ లో ఉన్న అన్ని గ్రామాల గణేష్ ఉత్సవాల నిర్వాహకులతో స్థానిక అన్ని మతాలకు చెందిన చిన్న,పెద్ద,రాజకీయ నాయకులు,మేధావులు, పండితులు తో శాంతి కమిటీని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సుమన్ కుమార్, ఎస్సై సోమేశ్వరి మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను నిర్వహించడం అందరి సహాయ సహకారాలతో శాంతి సామరస్యాలతో శాంతిని భంగం కలిగించకుండా గణపతి నవరాత్రులను నిర్వహించుకోవాలని పోలీసుల సూచన పాటించాలన్నారు. గణపతి మండప నిర్వాహకులు మండపం ఏర్పాటు కోసం ఆన్లైన్లో పర్మిషన్ తీసుకోండి మండప నిర్మాణాన్ని నిపుణులకు అప్పగించలన్నారు. సొంతంగా విద్యుత్ పనులు చేసుకోవద్దని నిపుణులతో చేయించలని. రోడ్డును పూర్తిగా ఆక్రమించి మండపం నిర్మించొద్దన్నారు. ట్రాఫిక్కు అంతరాయం కలిగించకుండా నవరాత్రులు జరుపుకోవలన్నారు. మండపం దగ్గర సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు. మండప నిర్వాహకులు వాలంటీర్లను నియమించుకోండి వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టండి స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

# ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్ నాని

ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో శనివారం నాడు మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజ్ నాని ఆధ్వర్యములో ఇంటింటికీ తిరిగి గులాబీ, ఉసిరి, మామిడి, దానిమ్మ వంటి పండ్ల మరియు పూల మొక్కలు పంపిణీ చేశారు. వార్డులో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు సోకకుండా 'డ్రై డే' నిర్వహించారు. వార్డులో నిల్వ ఉన్న మురికి నీళ్లను తొలగించి, వార్డు ప్రజలకు శుభ్రత, పరిశుభ్రత పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజ్ నాని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాలి. చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడములో కృషి చేయాలని తనవంతుగా చెట్లను పెంచి ప్రకృతిని కాపాడాలి అన్నారు. కార్యక్రమములో దశరథ్, ప్రభు, పాపయ్య, రమేష్, అరుణ్, సతీష్



వార్డు అధికారి గోపాల్, ఆర్పీ లు అంబికా, శశికళ, ఆశ వర్కర్ మణెమ్మ, వార్డు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మహాధర్నాను విజయవంతం చేయాలి

**జగదేవపూర్: ఆగష్టు 23 (ప్రజాజ్యోతి)** సిపిఎస్ రద్దుకై సెప్టెంబర్ 1న హైదరాబాద్ లో జరగబోయే మహా ధర్నాను జయప్రదం చేయాలని పిఆర్టియు జగదేవపూర్ మండల అధ్యక్షుడు చిలుకూరి వెంకట్రాంరెడ్డి అన్నారు. శనివారం జగదేవపూర్ లో ఎంఈఓ మాధవరెడ్డి చే మహాధర్నా వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడానికి పి ఆర్ టి యు సంఘం కృషి చేస్తుందన్నారు. సెప్టెంబర్ 1న జరగబోయే మహాధర్నాలో ప్రతి ఉపాధ్యాయుడు పాలుపంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల న్యాయపరమైన హక్కుల సాధన కోసం మహా ధర్నా చారిత్రాత్మకంగా నిలుస్తుందని తెలిపారు. ఈ




కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, సైదులు, అనసూయ, శ్రీనివాస స్వామి, నరేందర్, సరోజ తదితరులు ఉన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**-సిద్దిపేట డిపిఓ దేవకీదేవి**

**జగదేవపూర్: ఆగష్టు 23(ప్రజాజ్యోతి)** గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపిస్తే కార్యదర్శులపై చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ రాజ్ అధికారి దేవకీదేవి అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ లో డెంగీ జ్వరంతో బాధపడుతూ వ్యక్తి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సిద్దిపేట డిపిఓ మండల అధికారులతో కలిసి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో మురికి గుంతలు, రోడ్లపై నిలిచిన వర్షపు నీటి గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఓ దేవకీదేవి మాట్లాడుతూ.. గ్రామాలలో రహదారులపై వర్షపు నీటి నిల్వలు లేకుండా, మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఇంటి చుట్టుప్రక్కల చెత్త లేకుండా, మురుగు కాల్వలలో దోమల నివారణకు స్ప్రే చేసే విధంగా



చూడాలని కార్యదర్శిని ఆదేశించారు. ప్రజలు నిల్వచేసిన నీటిని వాడుకోవద్దని నిలవనీటిలో దోమలు, పురుగులు చేరి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంటుందన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుండడంతో అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాలను ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంరెడ్డి, తహసిల్దార్ నిర్మల తదితరులు ఉన్నారు.

# సిపిఎస్ రద్దు చేయాలి

**చిన్నకోడూరు ప్రజాజ్యోతి ఆగస్టు 23** ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ సలీంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు దేవదాసు మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ



కార్యక్రమంలో సంఘ సభ్యులు భాస్కర్, నందకుమార్, వెంకటేశ్వర్లు, అరుణ, వసంత తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ ఫౌండేషన్ సేవలు అభినందనీయం,,

**విద్యార్థులకు నోట్ బుక్ లు,బ్యాగులు అందజేత,,**




**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 23:** శివ్వంపేట మండలం తిమ్మాపూర్ గ్రామం లో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు,నోట్ బుక్స్, ఎగ్జామ్ ప్యాట్స్, పెన్నులు, పలుకలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అక్షయ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని కొనియాడారు, ఈ కార్యక్రమంలో అక్షయ ఫౌండేషన్ సభ్యులు సురేష్ యాదవ్ ( చిన్న యాదవ్), మహేష్, పవన్, ప్రవీణ్, నిఖిల్, సంపత్, వినయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభిలాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## రొయ్యల సత్యం పుట్టినరోజు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే క్రాంతి



**అందోలు, ఆగస్టు 23, (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు రొయ్యల సత్యం పుట్టినరోజు వేడుకల్లో ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంటి క్రాంతి కిరణ్ యువ నాయకుడు రొయ్యల సత్యం చేత కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రాంతి కిరణ్ వెంట వారి అనుచరులు మాజీ ఏఎంసీ చైర్మన్ డిబి నాగభూషణం, బిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, మాజీ కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్, పెండ గోపాల్, పి. సంతోష్, బీర్ల శంకర్, సుధాకర్ గౌడ్, పోచయ్య, రొయ్యల శేఖర్, దాసరి దుర్గేశ్, మొగులయ్య, బబ్లూ, సాబేర్, కుమ్మరి క్రిష్ణ, కే. నాగరాజు, రాజు, వాహిద్, చెన్నయ్య, సురేష్, నాగరాజు, ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.

## బావిలో దూకి మహిళ ఆత్మహత్య



**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 23 :** అనారోగ్యంతో బాధ పడుతూ, గడ్డి మందు సేవించి, బావిలో దూకి మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని తోటపల్లి గ్రామంలో చోటు ప్రకారం తోటపల్లి గ్రామానికి చెందిన రేవోజు లక్ష్మి (55) గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతుంది. సమస్య సమీపంలోని బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలు లక్ష్మి సెల్ కు తన కూతురు వాసవి కాల్ చేస్తే లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చి, వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూడగ గట్టుపై గడ్డి మందు డబ్బా,చెప్పులు ఉన్నవి. లక్ష్మి సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసి, పోలీసులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృతురాలి కూతురు వాసవి ఫిర్యాదు కేసు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బోయిని సౌజన్య తెలిపారు.

# యూరియా దొరకకపోవడంతో రైతులు ఆగ్రహంతో రైతు వేదికలో





వ్యవసాయ అధికారులను నిర్బంధించడంతో

రైతులకు పోలీస్ సిబ్బంది కాసేపు ఘర్షణ..

మిరుదొడ్డి ఎస్సై సమత కలగజేసుకొని రైతులకు నచ్చచెప్పి శాంత పరచడంతో గొడవ సద్దుమణిగింది..

యూరియా కోసం రైతుల ఆందో ళనలు కొనసాగుతూనే ఉన్నాయి....

**మిరుదొడ్డి:(ప్రజా జ్యోతి)ఆగాష్టు 23** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ఆల్వాల గ్రామంలో యూరియా అందక రైతులు ఆందోళన చేపట్టారు. ప్రభు త్వానికి లిక్కర్ అమ్మకాలపై వున్న గ్రహం వ్యక్తం చేశారు. చెప్యాల ఎక్స్ రోడ్ వద్ద గల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రానికి యూరియా వస్తుందని తెలిసి చుట్టు పక్కల గ్రామాల రైతులు ఇవాళ ఉదయం 4 గంటల నుంచే పాస్ పుస్తకాలు తీసుకొని వచ్చి క్యూ లైన్లో నిలబడితే ఒక్క బస్తా యూరియా కూడా దొరకక ఆందోళన చేపట్టారు. మిరుదొడ్డి ఎస్సై సమతా ఆధ్వర్యంలో పోలీస్ బందో బస్త మధ్య యూరియా పంపిణీ చేశారు. పోలీసు లకు రైతులకు కొంత సేపు వాగ్వాదం చోటు చేసు కుంది. దీంతో స్థానిక రైతు వేదికలో టోకెన్లు ఇస్తున్న అధికారులను రైతులు బంధించారు. లైన్లో పెట్టిన, జిరాక్స్ పాస్ పుస్తకాలపై ఖాళీ మందు సీసాలు పెట్టి నిరసన తెలిపారు. శనివారం 50 టన్నుల యూరియా లోడ్ రాగా సుమారు 1000 మందికి పంపి ణీ చేసినట్లు అధికారులు తెలిపారు. వడంతో నిరాశతో వెనుదిరిగారు ఇకనైనా రైతుల గోడును పట్టించుకుని యూరియాను అందుబాటులో ఉంచాలని రైతులందరూ డిమాండ్ చేశారు.

# సర్పంచ్ ఎన్నికలపై రేవంత్ సర్కార్ కీలక ప్రకటన..!!




**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగష్టు 23:** తెలంగాణలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, కాంగ్రెస్ పార్టీ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ పరంగానే వెనుకబడిన తరగతుల (బీసీ) వారికి 42 రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ నిర్ణయించారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికలు నిర్వహించాల్సిన నేపథ్యంలో ఈ నిర్ణయం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

**రిజర్వేషన్ల సమస్య, కాంగ్రెస్ చొరవ**

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశం కొంతకాలంగా వివాదాస్పదంగా ఉంది. గత ప్రభుత్వం 34% రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవోను సుప్రీంకోర్టు తిరస్కరించింది. దాంతో రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ న్యాయపరమైన చిక్కుల కారణంగా ఎన్నికల నిర్వహణలో జాప్యం జరుగుతోంది. అయితే హైకోర్టు గడువు విధించడంతో ఈ సమస్యను ఎంచుకుంది. ప్రభుత్వపరంగా రిజర్వేషన్లు ఖరారు కానప్పటికీ పార్టీ పరంగా టికెట్ల కేటాయింపులో 42% టికెట్లను బీసీలకు ఇవ్వాలని నిర్ణయించడం ద్వారా సామాజిక న్యాయం పట్ల తమ నిబద్ధతను చాటుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది

**రాజకీయ సమీకరణాలు**


కాంగ్రెస్ తీసుకున్న ఈ నిర్ణయం ఎన్నికల్లో ఆ పార్టీకి లాభం చేకూర్చవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ జనాభాలో బీసీలు అధిక సంఖ్యలో ఉన్నారు. ఈ వర్గానికి గెలుచుకోవాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నిర్ణయం ఇతర రాజకీయ పార్టీలపై కూడా ఒత్తిడి పెంచుతుంది. బీఆర్‌ఎస్, బీజేపీ వంటి పార్టీలు కూడా బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎలాంటి వైఖరి తీసుకుంటాయనేది ఇప్పుడు కీలకంగా మారింది. కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక నినాదంగా కాకుండా ఆచరణాత్మకంగా బీసీలకు ప్రాధాన్యత ఇస్తోందని చూపించే ప్రయత్నంగా దీన్ని చూడవచ్చు.

**త్వరలో ఎన్నికల ప్రకటన**

హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేసే అవకాశాలు ఎన్నికలు అన్ని పార్టీలకు కీలకం. ఈ ఎన్నికలలో గెలుపోటములు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దిశను నిర్ణయిస్తాయి. కాంగ్రెస్ తీసుకున్న ఈ నిర్ణయం గ్రామీణ ప్రాంతాల్లో బీసీ ఓటర్లను ఎంతవరకు ఆకట్టుకుంటుంది. ఈ నిర్ణయం ఎన్నికల ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది.

## కష్టాల కడలి దాటి సత్తా చాటి

-అసిస్టెంట్ సబ్ ఇన్స్ పెక్టర్ గా ఎదిగి



**సిద్దిపేట, ఆగస్టు 23:(ప్రజాజ్యోతి):--** చిన్న వయసులోనే తండ్రి మరణించినప్పటికి తల్లి పడిన వేదన కష్టాలు చూసిన యువకుడు ఎలాగైనా ఏదో సాధించాలనే తపనతో కఠోరమైన సాధన చేసి అందనంత ఎత్తుకు ఎదిగాడు. తోగుట మండలం ఎల్లారెడ్డి పేట గ్రామానికి చెందిన నరమెట్ల మనోజ్ కుమార్. ఆయన సాధించిన ఉన్నతిని చూసి కుటుంబీకులు మాత్రమే కాదు ఊరు ఊరు సంతోషంలో మునిగింది. తండ్రి రాములు చిన్న వయసులోనే మరణించినా తల్లి ఎల్లవ్వ అన్ని తానే అయి కొడుకుని చదివించింది. 2016న మనోజ్ కేంద్ర ప్రభుత్వ యూ ఎన్ విభాగంలో సిఐఎస్‌ఎఫ్ లో కానిస్టేబుల్ గా ఉద్యోగంలో చేరాడు. ఆ తర్వాత మనోజ్ రాజస్థాన్ లో ట్రైనింగ్ పూర్తి చేసుకొని ఢిల్లీ ఎయిర్ పోర్టులో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సమయంలోనే తను పై పోటీ పరీక్షల కోసం చదువుతూ పరీక్షలకు సన్నద్ధమవుతున్న సమయంలోనే సిఐఎస్‌ఎఫ్ .లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్గా సెలెక్ట్ అయ్యాడు ఆ తర్వాత అతను ఆరు నెలల కఠోరమైన శిక్షణ పూర్తి చేసుకొని శనివారం రోజు విజయవంతంగా పాసింజర్ పరేడ్ పూర్తి చేసుకున్నాడు. అరుదైన ఘనత సాధించిన మనోజ్ పట్టుదల చూసి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## డెంగీ జ్వరంతో ఇంటర్ విద్యార్థి మృతి

-సిద్దిపేట జిల్లా తిమ్మాపూర్ లో విషాదం



**జగదేవపూర్: ఆగష్టు 23(ప్రజాజ్యోతి)** డెంగ్యూ జ్వరంతో ఇంటర్ విద్యార్థి మృతి చెందాడు. ఈ ఈ విషాదకర ఘటన సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ లో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన నాయిని మహేందర్ పోచమ్మ దంపతుల కుమారుడు శ్రావణ్ (17) గజ్వేల్ పట్టణంలోని విశ్వతేజ జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపిసి మొదటి సంవత్సరం చదువుతున్నాడు. శ్రావణ్ కు గత ప్రైవేట్ క్లినిక్ లో చికిత్స చేయించుకున్నాడు. శుక్రవారం జ్వరం తీవ్రత ఎక్కువ కావడంతో రాత్రి గజ్వేల్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో గజ్వేల్ వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ కొంపల్లి లోని వెల్ నెస్ హాస్పిటల్ కి తరలించారు. అక్కడి వైద్యులు రక్త పరీక్షలు నిర్వహించి డెంగ్యూ గా నిర్ధారించారు. హాస్పిటల్ లో చికిత్స ఇప్పటివరకు డెంగీ జ్వరంతో ఇద్దరు మృతి చెందడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

# సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి





జంక్షన్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం

ఆస్పత్రి నిర్మాణం పూర్తి కాగానే పీజీ కళాశాల

హుస్నాబాద్ ఎల్లమ్మ గుడి చరిత్రాత్మక గుడి

హుస్నాబాద్ ప్రాంత రైతాంగానికి వెన్నుముక గౌరవెల్లి ప్రాజెక్టు

హుస్నాబాద్ లో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు ను 15 కోట్ల రూపాయలతో చేపట్టిన ఆధునీకరణ, సుందరీకరణ పనులను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఈవో కిషన్ రావు ఇతర అధికారులతో కలిసి ఆలయ ఆవరణలో పెండింగ్ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. అమ్మవారి ఆలయం వద్దకు వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని దేవాలయ అధికారులను ఆదేశించారు. పట్టణ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులు వేగవంతం చేయాలన్నారు. హుస్నాబాద్ కు చరిత్రాత్మక ఎల్లమ్మ గుడి, ఎల్లమ్మ చెరువు కి సంబంధించి అభివృద్ధి నియోజకవర్గంలో, హుస్నాబాద్ జరుగుతుందన్నారు. బతుకమ్మ, దసరా పండగ లోపు అభివృద్ధి పురోగతి ఉండాలని కాంట్రాక్టర్లు, మున్సిపల్, ఇతర అధికారుల తో సమీక్ష చేసుకున్నాం అన్నారు. భవిష్యత్ లో టూరిజం హబ్ గా కప్పు గుట్టను తీర్చిదిద్దనున్నట్లు హరిత హోటల్ తేవడం చెరువులు అన్ని రకాల అభివృద్ధి చేసి వాటర్ బోట్స్ తీసుకొస్తాం అని తెలిపారు. ఎల్లమ్మ చెరువు కి కాకతీయుల కాలం నాటి చరిత్ర ఉందని దానిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. ఎల్లమ్మ గుడి కాంపౌండ్ పెట్టుకున్నాం పండగలకు వచ్చే వారికి జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయం మాదిరి అక్కడే ఉండి భోజనాలు కార్యక్రమాలు చేసుకునేలా స్థలం ఉంది అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం అన్నారు. హుస్నాబాద్ పట్టణ ఆసుపత్రి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అది పూర్తికాగానే పీజీ కాలేజీ ఇక్కడికి వస్తుందని దాని వర్క్ కూడా వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు డివైడర్ మధ్య సెంట్రల్ లైటింగ్ జరుగుతుంది అని తెలిపారు. ఎల్లమ్మ చెరువు నుండి మల్లె చెట్టు వరకు డివైడర్ తో కూడిన డబుల్ రోడ్డు వస్తుందన్నారు. కొత్త చెరువు అభివృద్ధి ట్యాంక్ బండ్ నిర్మాణం చేసి అభివృద్ధి చేస్తాం అన్నారు. జంక్షన్ అభివృద్ధికి ప్రణాళికలు చేస్తున్నాం అన్నారు. నగర అభివృద్ధికి, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి ఇంజినీరింగ్ కాలేజీ, ఇండస్ట్రియల్ పార్క్, మహాసముద్రం గండి టూరిజం ప్రాజెక్ట్, నాలుగు జిల్లాల్లో నాలుగు లైన్ రోడ్లు, జనగాం రోడ్డు లు వస్తున్నాయన్నారు. రైతాంగానికి వెన్నుముఖ ఉపయోగపడే గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం కాలువల భూ సేకరణకు రైతులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున గౌడ్, ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, చిత్తారి పద్మ రవీందర్, భూక్య సరోజన, వల్లపు రాజు, పున్న లావణ్య సది, వెన్న రాజు, బూరుగు కృష్ణస్వామి, పెరుమాండ్ల నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నం కస్తూరిబా పాఠశాలలో 9 మంది విద్యార్థులపై ఎలుకల దాడి

**కరీంనగర్ :** నెల క్రితం సైదాపూర్ మహాత్మా జ్యోతిరావు పూలే సంక్షేమ వసతి గృహంలో విద్యార్థుల పై ఎలుకల దాడి ఘటన మరవక ముందే శంకరపట్నం కస్తూర్బా బాలికల విద్యాలయంలో తొమ్మిది మంది విద్యార్థులపై ఎలుకలు దాడి చేసి గాయపర్చడం కలకలం సృష్టిస్తుంది.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కస్తూర్బా బాలికల విద్యాలయం లో విద్యార్థినుల పై ఎలుకలు దాడి చేశాయి. ఒకే సారి తొమ్మిది మంది విద్యార్థినుల పై దాడి చేసి గాయపర్చాయి. దీంతో భయాందోళలకు గురైన విద్యార్థినులు సంబంధిత ప్రిన్సిపాల్ కు సమాచారం అందించడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విషయం తెలిసి స్థానిక ఏంఈఓ కస్తూర్బా బాలికల విద్యాలయానికి చేరుకొని విచారణ చేశారు. తొమ్మిదో తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థుల పై ఎలుకలు దాడి చేసిన మాట వాస్తవమేనని వారికి చికిత్స అందించామని తెలిపారు. ఎలుకలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించామన్నారు. అయితే కస్తూర్బా పాఠశాల నుండి తొమ్మిది మంది విద్యార్థినులు ఎలుకలు కరిచాయని వచ్చారని వారికి చికిత్స అందించామని ఆసుపత్రి వైద్యులు తెలిపారు.బైట్ –

## హుజురాబాద్‌లో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు...

### కుక్కల బెడదకు చెక్ పెట్టేలా అధికారుల చర్యలు

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లాలో కుక్కల బెడదకు చెక్ పెట్టేలా హుజురాబాద్ మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వీధి కుక్కలను పట్టుకుని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నారు. హుజురాబాద్ మునిసిపల్ పరిధిలో ఇటీవల కుక్కలు హల్చల్ చేస్తున్నాయి. కోతులతో పాటు కుక్కలు దాడి చేసి గాయపరుస్తు డడంతో వాటిని పట్టుకొని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసే పనిలో మున్సిపల్ అధికారులు నిమగ్నమయ్యారు. కుక్కలను పట్టుకోవడానికి యు పి నుండి ప్రత్యేక టీమ్ ను రంగం లో దించారు. పట్టణంలో పలు విధుల్లో తిరుగుతూ వలల సహాయంతో వాటిని పట్టుకొని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ కు తరలించారు. వాటిని ఒక రోజు అబ్జర్వేషన్ లో పెట్టి అనంతరం స్టెరిలైజేషన్ తరువాత వ్యాక్సిన్ ఇచ్చి తిరిగి అదే ప్రదేశం లో వదిలి పెడతామని అధికారులు తెలిపారు.

## వైన్స్ టెండర్లలో అరెకటికలకు ప్రభుత్వం 30శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

మంత్రి జూపల్లి కృష్ణ రావును కలిసి వినతి పత్రం సమర్పించిన అరెకటిక అభివృద్ధి సంఘం ప్రతినిధులు

**హైదరాబాద్ :** మటన్ వృత్తి– సారా వృత్తి జన్మత: ఐన అరెకటికలకు ప్రభుత్వం వైన్స్ టెండర్లలో 30శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని అరెకటిక అభివృద్ధి సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సచివాలయం లో సంఘం ప్రతినిధులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణ రావును కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం అరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూంపల్లి అశోక్ దాదా, ఉపాధ్యక్షులు జి రమేష్, కె.వెంకటేశ్వర్ , ఎం నాగ శేష జాయింట్ సెక్రెటరీ జె.శ్రీనివాస్, ట్రెజరర్ కేడి దినేష్, కేడి గోపాల్ జి, మొదలగు వారితో కలిసి మాట్లాడారు. మాదే అయినా మాకు గత ప్రభుత్వం 2021 సం.లో నూతన ఎక్సైజ్ పాలసీలో సైతం అన్యాయం చేసింది. అప్పటి ఎక్సైజ్శాఖామంత్రి గౌడ్లకు 15%, ఎస్సీలకు 10%, ఎస్టీలకు 5% ఏ మాత్రం సంబంధంలేని వీరికి కట్టబెట్టింది. మాకు న్యాయం చేయండని అనేక ఉద్యమాలు చేసినా, మెమోరాండాలు ఇచ్చినా మా అరె కటికలకు న్యాయం జరుగలేదు.

## రైతులకు, విద్యార్థులకు పారితోషికం అందజేత




**బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 23 :** బెజ్జంకి మండల కేంద్రంలోని కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో శనివారం రోజు మేలు రకమైన సంకరజాతి పశువుల నుండి వచ్చిన సార్ట్ సెమెన్ ద్వారా పుట్టిన ఆడదూడలకు నగదు పారితోషకం అందజేశారు. విద్యార్థులకు పారితోషికం, రైతులకు నగదు ప్రోత్సహకం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డైరీ మేనేజర్ సిహెచ్ సుధాకర్, పాలకేంద్రం అధ్యక్షులు ఎలిగే సతీష్, సూపర్వైజర్ ధనుర్బాను, డాక్టర్ రాజు, కార్యదర్శి బండారి రాములు, సీత లక్ష్మణ్, డైరెక్టర్లు బాలేందర్, సంగ రవి, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జనహిత పాదయాత్ర కు కదలి రావాలి

మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి):** క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేపట్టిన జనహిత పాదయాత్ర 24 ఆగస్టు ఆదివారం సాయంత్రం 4 గం.లకు కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లో ఉప్పర మల్యాల నుండి మధురానగర్ వరకు కలదు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ నియోజకవర్గం నుండి ప్రతి ఒక కార్యకర్త కదం తొక్కి, పాదయాత్ర లో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ శనిగరం బీసీ బాలుర వసతి గృహంలో సమస్యల పరిశీలన



**కోహెడ, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)** కోహెడ మండలంలోని శనిగరం గ్రామంలో గల వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు.వసతి గృహంలో అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించిన కలెక్టర్, హాస్టల్లో విద్యార్థులు లేరని ప్రశ్నించగా "ఈరోజు సెలవు కావడంతో వారు ఇళ్లకు వెళ్లారు" అని వార్డెన్ తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ కి వివరించారు. వర్షాకాలంలో గుట్టపై నుండి వసతి గృహ ఆవరణలోకి నీరు చేరుతుందని, మరుగుదొడ్ల సమస్యలు ఉన్నాయని విద్యార్థులు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్, మరుగుదొడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు వర్షపు నీరు ఆవరణలోకి రాకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు ఉత్సాహం కలిగిస్తూ, "తల్లిదండ్రులకు దూరంగా ఉన్నామని బాధపడవద్దు, బాగా చదవండి, ప్రతిరోజూ వ్యాయామం చేయండి" అని సూచించారు.